డెంగ్యూ జ్వరంతో శ్రీరామ్ నగర్ కాలనీ చెందిన యువకుడు మృతి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన యువకుడు డాలు సింహ మనీ (20) గత ఆదివారం నుండి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ కందుకూరు ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో గురువారం నైట్ ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో జాయిన్ అయ్యి చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం చనిపోవడం జరిగింది. గత ఒకటిన్నర సంవత్సరం క్రితం డాలు సింహమని తల్లి అయినా డాలు లక్ష్మి కూలి పనులను నిమిత్తం చిన్న మాపాడు దగ్గర ఆటో ప్రమాదంలో చనిపోగా తల్లి చనిపోయిన ఆరు నెలలకి తండ్రి డాలు హరిబాబు డయాలసిస్ చేయించుకుంటూ ఇంటి వద్ద చనిపోగా వారికి ఒక బాబు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉన్న ఒక కుమారుడు కూడా చనిపోవడంతో కుమార్తెలు అనాధలు అయ్యారు. కందుకూరు పట్టణంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమలు బెడద ఎక్కువైంది పట్టణంలో పాకింగ్ చేస్తూ మున్సిపాలిటీ వారు కాలువలకు బ్లీచింగ్ చల్లి పట్టణ శివారు కాలనీలకు బ్లీచింగ్ చల్లకపోవటం ఈ డెంగు జ్వరాలకు కారణం అంటూ సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి పట్టణ శివారు కాలనీలలో దోమల బెడద లేకుండా పాకింగ్ చేసి కాలువలపై బ్లీచింగ్ చల్లి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 9 నవంబరు, 2025 | 4 పేజీలు

జిల్లా అభివృద్ధి సమీక్షా మండలిలో చర్చించిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి

-జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: : జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశంలో చర్చించిన అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన నిర్వహించగా, జిల్లాఇన్‌చార్జి మంత్రిఎన్‌ఎండి ఫరూక్‌ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణారెడ్డికాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో వ్యవసాయం, జలవనరులు, గృహనిర్మాణం, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలైన అంశాలపై మంత్రులు చర్చించారు. ఆయాశాఖల అధికారులు నివేదికలను సభ్యులకు వివరించారు. ఎమ్మెల్యేలు పలు సమస్యల పరిష్కారంపై మంత్రుల దృష్టి తీసుకొచ్చారు. సమావేశం అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ మీడియాతో మాట్లాడుతూ మొంథా తుపానును సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరూ సమన్వయంతో పనిచేసి నష్టాలను నివారించ గలిగామని, ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడి పని చేశారన్నారు. డిడిఆర్‌సి సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధశాఖలు, ఇరిగేషన్, జాతీయ రహదారులపై మంచి చర్చ జరిగిందన్నారు. రాష్ట్రమంతా రబీ మొదలు కాగా, నెల్లూరుజిల్లాలో ఖరీఫ్ ఇప్పుడు మొదలవుతుందని, ఈ సీజన్లను మార్పు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయమై సీఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాల్లో వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారని చెప్పారు. జాతీయరహదారులపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండానివారించేందుకు ఎన్‌హెచ్‌అధికారులతో భద్రతాచర్యలపై చర్చించామని చెప్పారు. ఎమ్మెల్యేలతో చర్చించి జాతీయరహదారుల కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ఎమ్మెల్యేల సూచనల మేరకు రోడ్డు భద్రతకు చర్యలు తీసుకొనేలా ఎన్‌హెచ్ అధికారు లకు సూచించినట్లు చెప్పారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇక ప్రతి డిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారులపై ప్రత్యేకంగా చర్చించేందుకు అజెండాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరులో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సినసమావేశం అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ మీడియాతో మాట్లాడుతూ మొంథా తుపానును సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరూ సమన్వయంతో పనిచేసి నష్టాలను నివారించ గలిగామని, ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడిపనిచేశారన్నారు. డిడిఆర్‌సి సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధశాఖలు, ఇరిగేషన్, జాతీయరహదారులపై మంచి చర్చ జరిగిందన్నారు. రాష్ట్రమంతా రబీ మొదలు కాగా, నెల్లూరుజిల్లాలో ఖరీఫ్ ఇప్పుడు మొదలవుతుందని, ఈ సీజన్లను మార్పు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయమై సీఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాల్లో వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారని చెప్పారు. జాతీయ రహదారులపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎన్‌హెచ్ అధికారులతో భద్రతాచర్యలపై చర్చించామని చెప్పారు. ఎమ్మెల్యేలతో చర్చించి జాతీయరహదారుల కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ఎమ్మెల్యేల సూచనల మేరకు రోడ్డు భద్రతకు చర్యలు తీసుకొనేలా ఎన్‌హెచ్ అధికారులకు సూచించినట్లు చెప్పారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇక ప్రతి డిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారులపై ప్రత్యేకంగా చర్చించేందుకు అజెండాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరులో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, జిల్లావ్యాప్తంగా

2

నాలుగు గ్రామాలను కలిపే

ప్రధాన రహదారి బ్రిడ్జికి రంధ్రం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలమైన బట్టేపాడు నుంచి అప్పారావుపాలెం పోవు మార్గమధ్యంలో ఉన్న ఓ పాత బ్రిడ్జి కి పెద్ద రంధ్రం ఏర్పడింది. కొన్ని సంవత్సరాల నుండి బట్టేపాడు అప్పారావుపాలెం ప్రాంతంలో భారీ ఇసుక లారీలు ఎక్కువ తిరగడం వలన రోడ్లు మరియు బ్రిడ్జిలు గుంతలతో దెబ్బతిని ఎక్కువగా రంధ్రాలు పడ్డాయి. రోడ్డుపై ఈ రంధ్రం పడడం వల్ల నాలుగు గ్రామాలకు రాకపోకలు ఆగిపోయి ప్రజలు ఎంతో నష్టపోతారు. ఇసుక వాహనాల రాక పోకలతో ఈ రోడ్డుకు ఈ దుస్థితి ఏర్పడిందని అనుమతులు లేని ఈ భారీ వాహనాల ప్రయాణాల వల్లన ఈ రోడ్డుకు నష్టం వాటిల్లుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు త్వరగా ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేసి బాగు చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

17న ఛలో ఢిల్లీ: మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-కావలి: మందకృష్ణ మాదిగ శుక్రవారం మీడియా సమావేశం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దళిత సీజేఐల పట్ల వివక్ష దారుణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడిని మందకృష్ణ మాదిగ. తీవ్రంగా ఖండించిచారు. జస్టిస్ గవాయికి ప్రొటోకాల్ పాటించకపోవడం దళిత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. సీజేఐలలో కేవలం ఇద్దరే దళితులు జస్టిస్ కే.జీ. బాలకృష్ణన్, జస్టిస్ బి.ఆర్. గవాయి గతంలో తొలి దళిత సీజేఐ బాలకృష్ణన్‌కి కూడా అధికారులు ప్రొటోకాల్ సరిగా అమలు చేయలేకపోయారని మంద కృష్ణ మాదిగ గుర్తుచేశారు. సొంత రాష్ట్రం మహారాష్ట్రలోని ముంబైకి వెళ్లినప్పుడు చీఫ్ సెక్రటరీ, డీజీపీ, పోలీస్ కమిషనర్ స్వాగతం పలకడానికి రాలేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మేలు చేసే విధంగా పనిచేయడం జీర్ణించుకోలేని శక్తులే దాడికి కుట్ర చేశాయని ఆరోపణ....దళితుడైన చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం, మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకోకపోవడం, న్యాయవ్యవస్థ కోర్టు ధిక్కరణ కేసు పెట్టకపోవడంపై మందకృష్ణ మాదిగ ఆగ్రహం. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నవంబర్ 17న చలో ఢిల్లీ కి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు నిచ్చారు.

కార్యకర్తలను పరామర్శించిన నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు : ఉలవపాడు దక్షిణ బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన "కారు - ఆటో " యాక్సిడెంట్ లో అలగాయపాలెం యస్ సి కాలనీ తెలుగుదేశం పార్టీ కార్య కర్తలకు బలమైన గాయాలు కావడంతో ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావినూతల లక్ష్మమ్మ , రావినూతల బేబీప్రసన్న , రావినూతల యలమందమ్మ లను ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొడపాటి సుధాకర్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ అలగాయపాలెం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హుటాహుటిన ఒంగోలు రిమ్స్ కి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి డాక్టర్లతో మాట్లాడి బాధితులకు సకాలంలో సరైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ లను ఆదేశించారని మోషే గుర్తుచేశారు. ప్రమాదంలో గాయపడిన వారు పూర్తిగా కోలుకొనేంతవరకు పార్టీ అండగా ఉంటుందని ఎట్టిప రిస్థితుల్లో ఎవరు కూడా అధైర్యపడవద్దని పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పక్షాన పొడపాటి సుధాకర్ , గోచిపాతల మోషే భరోసా కల్పించారు. బాధితులను పరామర్శించిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెస్పీ పార్టీ ఇంచార్జ్ రావినూతల ముత్తు , తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు రావినూతల ఆశీర్వాదం , చెరుకూరి రవి , కరేటి గోపాల్ తదితరులు ఉన్నారు.

విజయలక్ష్మి ఉత్తర క్రియలకు హాజరైన ప్రసన్నకుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: దామరమడుగు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెల్లంపల్లి సునీల్ మాతృమూర్తి వెల్లంపల్లి విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు దామరమడుగు లోని వారి స్వగృహానికి వెళ్లి వారి ఉత్తరక్రియలు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి , వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మన్యం నాగేంద్ర, పాలిచర్ల రాజారెడ్డి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకపోవడం అన్యాయం

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర-కావలి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై చెప్పుతో దాడిచేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూఈనెలలో జరిగిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై చెప్పుతో దాడిచేసిన రాకేష్ శర్మ అనే అతన్ని బిజెపిప్రభుత్వం కాపాడటం ప్రధాన న్యాయమూర్తిపై విచక్షణరహితంగా చెప్పుతో దాడిచేయడం భారత ప్రజలకు అవమానంకరమని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుందని చెప్పిఅమిత్‌షా అరెస్టుకు అడ్డుపడటం దళితులను అవమానించడమే అని తెలిపారు. అధికారం ఉందని అమిత్‌షా విర్రవీగుతూ దళితులపైన, గిరిజనులపైన పెద్ద దాడి జరిగితేదాడిచేసిన వారిని సమర్ధించడం శిక్షించకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. ఈ విధంగా న్యాయ మూర్తులను అవమానించినట్లు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖండిరచక పోవడం దళితులను అవమానించినట్లే ఇప్పటికైనా భారత దేశంలోని ఉద్యమాలకు గౌరవించి రాకేష్‌శర్మను అరెస్టు చేసి న్యాయమూర్తులకు న్యాయం జరుగుతుందని అనిపించాలన్నారు. ఈనెల 17న జరిగే నిరసన ర్యాలీ జయప్రదం చేయాలని, రాకేష్‌శర్మను అరెస్టు చేయాలని కోరారు. దళిత నాయకులు నరసింహరావు, జరుగుమల్లి విజయరత్నం, శ్రీను,బి శ్రీను, జెడ్డా వాసు, బాలకృష్ణ, రమణయ్య, విద్యార్ధి నాయకుడు సతీష్ యువకులు అనేకమంది పాల్గొన్నారు.

అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్'

రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయాలని పిలుపు

ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుందర రామరాజు

విశాలాంధ్ర-కావలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ పనిగంటలను పెంచడం సరికాదని బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చేందుకు మంత్రిమండలి తీర్మానం చేయడం దారుణమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందర రామరాజు విమర్శించారు. శనివారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందరరామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ఈ నెల 23, 24 తేదీలలో విశాఖపట్నంలోని కుర్మనపాలెం ఆవాస్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మికులకు గతంలో ఉన్న 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ మంత్రిమండలి తీర్మానం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పాటు, ప్రాంతీయ పార్టీలు కూడా అధికార, ప్రతిపక్షంలో ఉండి కార్మికులపై ఈ విధానాన్ని బలవంతంగా రుద్దుతు న్నాయని ధ్వజమెత్తారు. జీఎస్టీ పేరుతో ఉత్సవాలు మొదలుపెట్టారని విమర్శించారు. అమెరికా లాంటి దేశంలో 3 శాతం కంటే తక్కువగా ఉన్న జీఎస్టీని భారత్‌లో కాగితం, కోడిగుడ్లు, మెడికల్ వంటి నిత్యావసరాలపై కూడా 28 శాతం నుండి 32 శాతం వరకు పెంచారని, కొంచెం తగ్గించామని చెప్పడం సరికాదన్నారు. రైతుల నుండి భూములు తీసుకుని, రాజకీయ నాయకుల అండదండలతో కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు

వృద్ధులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్‌శ నగర వ్యాప్తంగా పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు, న్యాయవాది, ఇర్ల వెంకటరమణయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో జీవించాలని కోరారు. వివిధ ప్రాంతాలలో నిరాశ్రయులుగానున్న వృద్ధులను గుర్తించామని తెలిపారు. అటువంటి వృద్ధులకు దుప్పట్లు వితరణ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అభాగ్యులైన వృద్ధులకు సహాయ పడాలని కోరారు. స్థానికంగా రాత్రి వేళలలో వివిధ కోడళ్ళ ప్రాంతాల రోడ్ల పక్కన, రైల్వే స్టేషన్‌ల, ఫుట్ పాత్ లు, వివిధ ప్రదేశాలలో నిరాశ్ర యులు, చలికి వణుకుతూ నిద్రిస్తున్నారని తాము గుర్తించినట్లు తెలి పారు. ఇటువంటి వారిని గుర్తించి, తన స్తోమతకు తగ్గట్టు దుప్పట్లు వితరణ చేశానని తెలిపారు. సమాజంలో విద్యార్థులు, యువత సేవా దృక్పథంతో జీవిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్ధికసాయం

విశాలాంధ్ర- పొదల కూరు: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా అయిదవ రోజైన శనివారం పట్టణంలోని బాధిత కుటుం బానికి అయిదు వేల రూపా యలను విరాళంగా అందజేశారు. పొదలకూరు పట్టణం లోని నరసారెడ్డి కాలనీ లో పూర్తిగా మంచానికి పరిమితమై కుటుంబ పోషణకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కూచిపాడి వరప్రసాద్ కు మెడికల్ ఖర్చుల నిమిత్తం ఈ విరాళాన్ని కాకాణి గోవర్ధన్ రెడ్డి యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంజాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి భాస్కర్, ఎస్కే జమీర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

విశా లాంధ్ర - పొదలకూరు పొదల కూరు పట్టణంలోని కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుగుతుందని ఉభయదాత కనుపూరు పెంచలయ్య శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ కార్యనిర్వాహణా ధికారి కావేరి ప్రసాద్ రెడ్డి, దేవస్థాన ప్రధాన అర్చకులు పి.బి.ఎస్.వి ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు కార్తీకమాసం మూడవ సోమవారం సందర్బంగా ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాత్రి 8 గంటలకు తీర్థ ప్రసాదాలు పంపిణి కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండలం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా సమీక్షా సమావేశంలో ఇంన్‌చార్జి మంత్రి.....

(మొదటి పేజి తరువాయి) జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారిం చేందుకు, తీసుకో వాల్సిన భద్రతా చర్యలపై ఇక నుంచి ప్రతి డిఆర్‌సి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఎన్‌హెచ్ అధికారులందరూ రోడ్డు భద్రతకు సంబంధించి, చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేకు తెలియజేయాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలన్నారు. ఆక్వారైతులకు 1.50 పైసలకే విద్యుత్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 90శాతం మేర పూర్తయ్యిందని, పెండింగ్‌లో వున్న బ్రిడ్జినిర్మాణం, వేలంహాలు మొదలైన 10శాతం పనులు పూర్తి చేయాలని కోరారు. మత్స్యకారులకు పెద్దబోట్లు కొనుగోలు చేసేందుకు సబ్సిడీతో పాటు బ్యాంకర్ల నుంచి రుణాలు మంజూరయ్యేలా అధికారులు దృష్టిపెట్టాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గృహనిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేసి పేదల ఇళ్లను పూర్తి చేయాలన్నారు. అనేక ఇళు బేస్మెంట్లు కూడా చాలా నాసిరకంగా వున్నాయని చెప్పారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకుని పేదలకు నాణ్యమైన ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వలన నష్టపోయిన పశు పోషకులకు అందించే పశుదాణాను అన్ని నియోజకవర్గాలతో సమానంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కూడా కేటాయించాలన్నారు. ఉపాధిహామీ పనుల కేటాయింపుల్లో కూడా నెల్లూరు రూరల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజక వర్గంలో చాలా మంది రైతులకు సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదన్నారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల కావలి నియోజకవర్గానికి భారీగా నష్టం వాటిల్లిందని, ఎక్కువగా వరినారుమళ్లు నీటిమునిగి రైతులు నష్టపోయారన్నారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని కోరారు. చాలా పశువులు కూడా మృతిచెందాయని, పశుపోషకులకు నష్టపరిహారం చెల్లిం చాలని కోరారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు తీరప్రాంతంలో 70బోట్లకు సంబంధించి రెన్యూవల్ లైసెన్సులను మత్స్యకారులకు వెంటనే మంజూరు చేయా లని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మరణించారని, నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఇరిగేషన్ కాలువలను మరమ్మతులు చేయాలని, మెయింటెనెన్స్ పనులు చేపట్టాలని కోరారు. గృహనిర్మాణంలో అక్రమాలను అరికట్టి, అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం గృహనిర్మాణంలో ముందుకెళితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ ఇన్‌చార్జి సిఇవో శ్రీధర్‌రెడ్డి, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా ?

నేషనల్ హైవే అధికారులపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం

విశాలాంధ్ర- కందుకూరు : డిఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరాయకొండ నుంచి కందుకూరు మీదుగా వెళ్లే 167బి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు కనీస జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జరిగిన డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎన్.ఎండి ఫరూక్ , జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ , ఆనం రామనారాయణ రెడ్డి , నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు జిల్లా శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు నియోజవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ఆయన ప్రస్తావించారు. 167 బి జాతీయ రహదారి ఏర్పాటైన తర్వాత గడచిన తొమ్మిది నెలల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మలుపులు, జంక్షన్ల వద్ద కనీస రోడ్డు భద్రతాచర్యలు తీసుకోకపోవడం వల్లే అంతమంది మృత్యువాత పడ్డారని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ప్రమాదాల నివారణకు అక్కడక్కడా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేయించామని చెప్పారు. జాతీయ రహదారి మరీ ప్రమాద కరంగా మారినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకునేలా వారిని ఆదేశించాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు కలెక్టర్ హిమాన్షు శుక్లా ని కోరారు ఇదే జాతీయ రహదారి నుంచి సిటిఆర్ఐ మీదుగా కందుకూరు పట్టణంలోకి వచ్చే రోడ్డును డబుల్ రోడ్డు గా విస్తరించేందుకు 8 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పూర్త య్యాయని త్వరలోనే పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే నాగేశ్వ రావు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల పనితీరు సరిగా లేదని, పనుల కోసం ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గొట్టిపాటి కొండప నాయుడు కెనాల్ ద్వారా సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీటిని రాళ్లపాడు రిజర్వాయర్ కు తీసుకువచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతో సహకరించారని ఎమ్మెల్యే అన్నారు. కందుకూరు రైతుల తరపున ఎంపీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎడిఆఫీస్ ధర్నా

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై నెల్లూరు ఎడి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగినది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ముంథా తుఫాను వలన నష్టపోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వ అధికారులు సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్,నారాయణరెడ్డిపేట వావిళ్ళ బుచ్చిరెడ్డిపాలెం, పెద్దపుతేడు, మనుబోలు, మదమనూరు, కసుమూరు తదితర నుండి చేనేత కార్మికులు వందమంది పాల్గొన్నారు. అనంతరం హ్యాండ్లూమ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు ఏ పి.చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులుపడవలసుబ్రహ్మణ్యం, ఎ.పి.చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు పముజుల హరి, జిల్లా సహాయ కార్యదర్శి మస్యం రాంబాబు, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బూదవరపు బాలాజీ, సోమా గోపాలు నాయకులుపాల్గొన్నారు .చేనేత కార్మికులు చింతలపూడి శ్రీనివాసులు, పముజుల చంద్రయ్య, వృద్ధి బాలాజీ, చక్రం సుధాకర్, గౌర్రైదశయ్య, పేరి చెట్ల వెంకటరత్నం,సత్రం శేషయ్య, పాల్గొన్నారు.

శ్రీ వెంకయ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారికి విశ్వనాథ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నూతన పట్టు వస్త్రాల సమర్పణ మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా నారాయణ, శ్రీనివాసులు కల్పన వారి కుమారుడు వసంత వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

వెంకటేశ్వరపురం సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : నెల్లూరు 53 వ డివిజన్ వెంకటేశ్వర పురం సెంటర్ లో డివిజన్ ఇన్ చార్జ్, వెంగళరెడ్డి కోఆర్డినేటర్ర రంధా మయ్య ల ఆధ్వర్యంలోరచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరైపార్టీ నేతలకు డివిజన్ స్థాయి కమిటీలపై అవగాహనా కల్పించి కమిటీలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.అనంతరంకోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని గురించి ప్రజలకు వివరించారు పలు దుకాణాలకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి నేతలతో కలిసివెళ్ళి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు నిచ్చిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యచరణను ప్రజలకువివరించిప్రజలనుంచి సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వర రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రీత్ రెడ్డి, ఐ టి విభాగం నగర అధ్యక్షులు ప్రసన్నకుమార్, అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు రమీజా, నగర మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు సూరి నాగేశ్వరి, నగర దివ్యాంగుల విభాగం అధ్యక్షులు షేక్ సుభహాన్, 53,54 వైసీపీ నేతలు పాల్గొన్నారు.

మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు వైసిపి మండల అధ్యక్షులు మాకిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు మాకిరెడ్డి వెంకట.కృష్ణారెడ్డి, జడ్పిటిసి బులగాకుల.అనిల్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి, వైసిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ఆర్. లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పెంచల నరసారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చల్ల సుబ్బరామిరెడ్డి, వైసిపి నాయకులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు..

పదవ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: రానున్న ఏడాది మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల పరీక్షా కేంద్రాలను స్థానిక మండల విద్యాధికారి కోట శ్రీనివాసులు తనిఖీ చేశారు శుక్రవారం మండల పరిధిలోని గండిపాలెం ఏపీ ఆర్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని అన్ని తరగతి గదులలో లైటింగ్, వెంటిలేషన్, బెంచీలు, తరగతి గదుల ఫ్లోరింగ్, మంచినీటి సదుపాయము, ఎలక్ట్రిఫి కేషన్, విద్యార్థుల కెపాసిటీ మొదలగు మౌలిక సదుపాయాలు సరిగా ఉన్నావా లేవా అని పరిశీలించారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. మొదటిగా ఎంఈఓ గండిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ రవీంద్ర, ఏపీ ఆర్ ఎస్ గండిపాలెం ప్రిన్సిపాల్ షేక్ గఫూర్ ఖాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రైతులకు

యూరియా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర:-మనుబోలు : వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియాను పారదర్శకంగా పంపిణీ చేయాలని వైసిపి యువ నాయకుడు గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో యూరియా పారదర్శకంగా పంపిణీ చేయడం లేదని విమర్శించారు.యూ రియాకార్డు పంపిణీ చేసి ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి యూరియా పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకుల ఇళ్ల వద్దకే యూరియాను అధికారులు తీసుకువచ్చి దింపుతున్నారని విమర్శించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మనుబోలు మండల ప్రతి రైతుకు యూరియా ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి రైతుకు యూరియా అవసరం ఉందని కనుక రైతు సమస్యను దృష్టిలో తీసుకొని అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా పార్టీలతో సంబంధం లేకుండా యూరియాను పంపిణీ చేయాలని కోరారు. అంతేకాకుండా మూడు బస్తాల యూరియా ఎకరాకు సరిపోదని మరో రెండు బస్తాలు అందజేయాలని కోరారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

బాధ్యతలు చేపట్టిన ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమింపబడ్డ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ విజయవాడ గొల్లపూడి లోని బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కార్యాలయంలో డైరెక్టర్ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టారు.సంస్థ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ సమక్షంలో ఉచ్చి నియామక పత్రాన్నందుకొని డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా 2014 19 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ కార్పొరేషన్ను నిర్వీర్యం చేసేసారని తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరల బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం కొరకు ఆనాడు చంద్రబాబు గారు పెట్టిన పథకాలను మరల తీసుకురావాలని కోరారు. ఏదైతే పేద బ్రాహ్మణులు చనిపోయినప్పుడు మట్టి ఖర్చుల కింద ఇచ్చే 10,000 రూపాయల మొత్తాన్ని గత ప్రభుత్వంలో ఇవ్వలేదని దాన్ని వెంటనే పేద బ్రాహ్మణులకు సహాయం చేయాలని కోరారు. ఇదేవిధంగా గతంలో 2014 19 కాలల్లో ఏ పథకాలు అయితే అమలు చేశాము వాటిని బ్రాహ్మణ సంక్షేమ దిశగా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు

అన్నదానం కార్యక్రమానికి బియ్యం వితరణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో ప్రతి శనివారం జరిగే అన్నదానం కార్యక్రమం నకు వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ప్రగడ రవి శనివారం మాలకొండలోఅన్నదానం నకు 10బస్తాలు బియ్యం (10,750) విలువకలిగిన బియ్యాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు.అనంతరం లింగసముద్రం మండలంలోనిమొగిలిచర్ల లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవస్థానం 5000రూపాయలు విలువ కలిగిన బియ్యాన్ని అన్నదానం కార్యక్రమం నకు అందజేశారు.

విద్యార్థులకు జిల్లాస్థాయి అవార్డు

విశాలాంధ్ర –ఉదయగిరి: విద్యార్థులకు నెల్లూరులో జరిగిన స్కిల్ కాంపిటీషన్స్‌లో జిల్లా స్థాయి అవార్డు సాధించిన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాత్రి బహుమతి ప్రధానం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఒకేషనల్ కోర్స్‌లో జిల్లా స్థాయి పోటీలు నెల్లూరులో జరిగాయి. ఒకేషనల్ కోర్సులోని ఆటోమోటివ్ స్కిల్‌లో స్థానిక ఆల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు ఎస్.కె సలేహా, ఎస్ డి ఆయేషా, కే నాగలక్ష్మి, ఎస్.కె సునీద్ జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ద్వితీయ బహుమతి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థినిలు యు మానస, ఎస్ కే అలీషా, అంజలి ఒకేషనల్ కోర్సు లోని అపీరి యల్ ట్రేడ్ స్కిల్ లో రెండవ బహుమతి సాధించినారు పోటీలలో గెలుపొందిన విజేతలకు నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి వెంకట సుబ్బయ్య చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యా యులు జి శ్రీనివాస్ ఒకేషనల్ ఉపాధ్యాయులు నందిని కిషోర్ బయాలజీ ఉపాధ్యాయులు నారాయ ణను జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి వెంకటసుబ్బయ్య అభినందించారు.

ఇన్చార్జి మంత్రికి స్వాగతం పలికిన వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జడ్పీ సమావేశ మందిరంలో శనివారం జరగనున్న డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు నెల్లూరు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆర్‌బి అతిథి గృహంనందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి ఆహ్వా నం పలికారు. మంత్రిని కలిసినవారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.

ఎరువులను దిగుమతి చేసిన అదానీ కృష్ణపట్నం పోర్ట్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: అదానీ పోర్ట్స్ సెజ్ లిమిటెడ్ యొక్క అదానీ కృష్ణ పట్నం పోర్ట్ లిమిటెడ్ మొత్తం 2,23,419 మెట్రిక్ టన్నుల (ఎంటి) సరుకుతో ఏకకాలంలో ఐదు నౌకలను నుంచి ఎరువుల ను సమర్థ వంతంగా దిగుమతి చేసుకొని రవాణా చేయడంద్వారా ఒక మైలురాయి కార్యాచరణ ఘనతను సాధించింది. ఈ విజయం ఆదానీ కష్ట పట్నం పోర్ట్ యొక్క అధునాతన మౌలిక సదుపాయాలను భారతదేశ వ్యవసాయ సరఫరా గొలుసును బలోపేతం చేయడంలో కృష్ణపట్నం పోర్టు కీలక పాత్రను నిర్వహిస్తుంది. ముఖ్యమైన వ్యవసాయ సరుకుల మొత్తం పరిమాణాన్ని వివిధ గోడౌన్లలోకి వేగంగా దించి, రైలు రేక్లు తో పాటు రహదారి రవాణా దేశవ్యాప్తంగా వ్యవసాయ ప్రాంతాలకు పంపారు. ఎకెపిఎల్ యొక్క అత్యాధునిక ఆటోమేటెడ్ ఫెర్టిలైజర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ నౌకలకు శీఘ్ర టర్నరౌండ్ సమయాలను నిర్ధారించింది, ఎరువులు రైతులకు వెంటనే చేరుకోవడానికి వీలు కల్పించింది. పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మాట్లాడుతూ,ఒకే ఆపరేషన్లో ఐదు నౌకలలో రెండు లక్షల టన్నులకు పైగా ఎరువులను విజయవంతంగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఇది వ్యవసాయ సమాజంలో స్థిరమైన వృద్ధిని పెంచుతుంది. ఈ విజయం ప్రభుత్వ ప్రాధాన్యతలకుఅనుగుణంగా, దేశానికి మద్దతు ఇచ్చే సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి కొనసాగుతున్న మా ప్రయత్నాలను సూచిస్తుంది "అని అన్నారు. భారతదేశ తూర్పు తీరంలో ఎరువుల దిగుమతులు, రవాణ కీలకమైన కేంద్రంగా ఎకెపిఎల్ తన స్థానాన్ని బలోపేతం చేస్తూనే ఉంది, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో,గ్రామీణాభివృద్ధినిప్రోత్సహించడంలోముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.అన్నారు.

నియోజకవర్గాన్ని వరద ముప్పు నుంచి కాపాడండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెన్నా డెల్టా ఆధునీరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు జెడ్ పి సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతమైన కోవూరు నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, 2021 లో వచ్చిన వరదలను దృష్టిలో వుంచుకొని పెన్నానది పొర్లుకట్టలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె మంత్రులు, జిల్లా కలక్టర్ దృష్టికి తెచ్చారు. కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు మరమత్తులు చేయడంతో పాటు ప్రస్తుత రబీ సీజన్లో పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువలో పూడికతీత పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పెన్నా నదికి వచ్చే వరదల సందర్భంగా కోతకు గురయ్యే ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ కట్టి పరిహాక ప్రాంత ప్రజలను వరద ముప్పు నుంచి కాపాడవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గపరిధిలో కొడవలూరు మండలం టపాతోపు, చంద్రశేఖరపురం జంక్షన్, గండవరం బ్రిడ్జ్, కోవూరుమండలం రామన్నపాలెం,ఇనుమడుగు శివాలయం తదితర ప్రాంతాలలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా హెచ్చరికకోవూరు నియోజకవర్గాన్ని వరద ముప్పు నుంచి కాపాడండి కోవూరు నియోజకవర్గ పరిధిలో కొడవలూరు మండలం టపాతోపు, చంద్రశేఖరపురం జంక్షన్, గండవరం బ్రిడ్జ్, కోవూరు మండలం రామన్న పాలెం, ఇనుమడుగు శివాలయం తదితర ప్రాంతాలలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. "అన్నదాత సుఖీభవ", "మత్స్యకార సేవలో" లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంక్ లింకేజి, ఆధార్ కార్డులలో పొరపాట్లు తదితర కారణాలతో అర్హులైన లబ్దిదారులకు అందడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలని ఆమె జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తెచ్చారు. చిన్న, సన్న కారు రైతుల అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం యిస్తున్న యూరియా కార్డులు నాన్ డెల్టా, చెరువు భూముల్లో సాగుచేస్తున్న రైతులకు కూడా అందచేసేలా చర్యలో తీసుకోవాలని అధికారులను కోరారు. పెన్నా డెల్టా పరిధిలో రెండవ పంట ధాన్య సేకరణలో జరిగిన జాప్యం కారణంగా అన్నదాతలు నష్టపోయారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లేవనెత్తిన రైతాంగ సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామీ యిచ్చారు. క్షేత్ర స్థాయిలో అధికారులు బ్యాంకర్లను అప్రమత్తం చేసి భవిషత్తులో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు చేర్చడంలో ఏటివంటి అవాంతరాలు రాకుండా చూస్తానన్నారు. బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించాలని ఆమె మంత్రుల దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలో 10 మందికి ఇళ్ళు అవసరముందని, సమీక్షల పేరుతొ జాప్యం చేయకుండా పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల మంజూరు చేసేలా హౌసింగ్ అధికారులు కృషి చేయాలనన్నారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లేవనెత్తిన రైతాంగ సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామీ యిచ్చారు. క్షేత్ర స్థాయిలో అధికారులు బ్యాంకర్లను అప్రమత్తం చేసి భవిషత్తులో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు చేర్చడంలో ఏటివంటి అవాంతరాలు రాకుండా చూస్తానన్నారు.

సబ్ జైలులో
న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర–కావలి: కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో, ముఖ్య అథితిగా సీనియర్ సివిల్ జడ్జి ఎ. గీతా వాణి హాజరై మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలన్నారు అక్కడ అందించున్న ఆహార పదార్థలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్య క్రమంలోట, లీగల్ ఎయిడ్ మెంబరు ఐ.సాయి ప్రసాద్, జైలు సూపరిన్డెంట్ చినసుబ్బయ్య. లోక్ అదాలత్ మెంబర్ యం.మాల కొండారెడ్డి, లోక్అదాలత్ సిబ్బంది, జైలుసిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

పెరుగుతున్న గురక సమస్య నిద్రలో శబ్దమా?
శరీరం ఇచ్చే హెచ్చరికా?

డా. నాగేంద్ర మెడికవర్ హాస్పిటల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాత్రివేళ ఇంట్లో ఒకరికి నిద్ర రాకపోవడానికి కారణం మరొకరి గురక. మనందరికీ ఈ శబ్దం పరిచయమే కొందరు సరదాగా తీసుకుంటారు, "నిద్ర బాగా పడితేనే గురక వస్తుంది" అని నవ్వుతారు. కానీ వాస్తవం ఏమిటంటే, గురక అంటే కేవలం శబ్దం కాదు, మన శరీరం ఇచ్చే ఆరోగ్య హెచ్చరిక.భారతదేశంలో నిద్రలో గురక లేదా శ్వాస ఆగిపోవడం వంటి "స్లీప్ అప్నియా" సమస్యలు నిశ్శబ్దంగా పెరుగుతున్నాయి. తాజా అధ్యయనాలు చూపిస్తున్నాయి దేశవ్యాప్తంగా సుమారు 10- 12 శాతం పెద్దవాళ్లకు ఈ సమస్య ఉందని. పురుషులలో ఇది మహిళల కంటే రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది సుమారు 13 శాతం పురుషులు 6 శాతం మహిళలు నిద్రలో గురక లేదా శ్వాస ఆగిపోవడం సమస్యను ఎదుర్కొంటున్నారు. వయస్సు పెరుగుతున్నకొద్దీ ఈ సమస్య మరింతస్పష్టంగా కనిపిస్తుంది, ముఖ్యంగా 45 ఏళ్లు దాటిన తర్వాత.రీసెంటుగా కరోనా తరవాత వయసుతో సంబంధం లేకుండా చాలా మందికి వస్తుంది. జీవనశైలిలో మార్పులు, పనిలో ఒత్తిడి, బరువు పెరగడం వంటి కారణాలతో గురక ఇప్పుడు ఎక్కువమంది మధ్య వింటున్న సాధారణ విషయం అయిపోయింది. గురక నిరంతరంగా ఉంటే అది శ్వాస ఆగిపోవడాన్ని సూచించే తీవ్రమైన సంకేతం కావచ్చు. నెల్లూరులో గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 3-4 శాతం మందికి ఈ సమస్య ఉండే అవకాశం ఉందని వైద్యుల అంచనా, పట్టణ ప్రాంతాల్లో ఇది 10 శాతం వరకు ఉండవచ్చు. అధిక బరువు, పొగ త్రాగడం, మద్యం వినియోగం, నిద్ర మందులు తీసుకోవడం ఈ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తాయి. మహిళల్లో రజోనివృత్తి తర్వాత ఈ సమస్య పెరుగుతుంది, పురుషులలో 40 ఏళ్లు దాటిన తర్వాత ఎక్కువగా కనిపిస్తుంది. గురక కేవలం శబ్దం కాదు రాత్రంతా గాలి మార్గం సరిగా పనిచేయకపోవడం వల్ల శ్వాసలో ఆటంకం ఏర్పడటం దానికి కారణం. ఇది మన మెదడు, గుండె, రక్తపోటుపై కూడా ప్రభావం చూపుతుంది. నిద్రలో శ్వాస ఆగిపోతే ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి, ఉదయాన్నే తలనొప్పి, గొంతులో పొడి, అలసట, చిరాకు, దృష్టి లోపం వంటి సమస్యలు వస్తాయి. చాలా మంది ఈ లక్షణాలను వయస్సు లేదా ఒత్తిడిగా భావించి పట్టించుకోరు. కానీ నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంలో గుండె సంబంధిత వ్యాధులు రక్తపోటు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ముక్కులో లేదా గొంతులో సమస్య ఉంటే ఇ ఎన్ టీ వైద్యుడిని సంప్రదించి ఎండోస్కోప్ పరీక్ష చేయించు కోవాలి. అవసరమైతే "స్లీప్ స్టడీ" అనే పరీక్ష ద్వారా నిద్రలో శ్వాస రికార్డు చేయడం ద్వారా సమస్యను ఖచ్చితంగా గుర్తించవచ్చు. కానీ అది చిన్న సమస్య కాదు అది మన శరీరం చెబుతున్న ఎస్ ఓ ఎస్ సంకేతం. ఒక చిన్న పరీక్ష, ఒక చిన్న మార్పు మన జీవితం, మన నిద్రను పూర్తిగా మార్చగలవు. కాబట్టి గురక ఉంటే దానిని నిర్లక్ష్యం చేయకుండా, ఇఎన్ టీ వైద్యుడిని సంప్రదించడం ఎంతో ముఖ్యముగురక కేవలం శబ్దం కాదు అది శరీరం చెబుతున్న సత్యం. ఆ శబ్దాన్ని వినగలిగితే, ఆరోగ్యమైన జీవితం మన చేతుల్లోనే ఉంటుంది. అని డాక్టర్ నాగేంద్ర కడప ఈ.ఎన్.టిహెడ్ అండ్ నెక్ ఆంకాలజిస్ట్ ,

రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలకు కలువాయి విద్యార్థిని సుస్మిత

విశాలాంధ్ర–కలువాయి : ఇటీవల జరిగినటువంటి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఖో ఖో క్రీడల ఎంపికలో మండల స్థాయి లో మరియు ఆత్మకూరు డివిజన్ స్థాయిలో మరియు నెల్లూరు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి జిల్లా జట్టుకు కే .సుస్మిత ఎంపికైనట్లు బివిఎన్ఆర్ జడ్పీహెచ్ఎస్ కలువాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ డి అబ్బాస్ అలీ తెలిపారు. ఈ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఈనెల 21, 22, 23,తేదీలలో విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటుందని తెలియజేశారు. ఆ విద్యార్థిని పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ హెచ్ మల్లికార్జున రెడ్డి స్టాఫ్ సెక్రటరీ జి పెంచల పుల్లయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు, అభినందించారు . ఆ విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రాజా రమేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.